ఓటుహక్కును వినియోగించుకోవాలి

● ప్రలోభాలకు గురికాకుండా వేయాలి ● అదనపు కలెక్టర్ నగేశ్

అవగాహనకల్పి స్తున్న సాంస్కృతికకళా బృందంస భ్యులు

వనపర్తి టౌన్, మార్చి 30 : ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ నగేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నాగవరం సమీపంలో ఉన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విద్యార్థినులకు స్వీప్ యాక్టివిటీస్‌పై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని, భారత రాజ్యాంగం 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరుడికి ఓటుహక్కు కల్పిస్తున్నదన్నారు. దానితోపాటు ప్రతి కుటుంబం, గ్రామ ఓటుహక్కు ప్రాముఖ్యత గురించి తెలుసుకొని సరైన నాయకుడిని ఎంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాల్లో ఓటింగ్ శాతం కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ పట్టణ ప్రాంతాల్లో ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువత కొత్తగా ఓటు వేస్తున్న వారు ఈవీఎంలలో జాగ్రత్తగా ఓటు వేయాలన్నారు. సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి మనం తప్పనిసరిగా ఓటుహక్కు వినియోగించుకున్నప్పుడు మాత్రమే మనం ఏదైతే కోరుకుంటున్నామో అలాంటి సమాజం ఏర్పడడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యావంతులైన వాళ్లు ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే బీఎల్‌వోల ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రలోభాలు గురిచేస్తున్నట్లు మీ దృష్టికి వస్తే సీవిజిల్ , టోల్ ఫ్రీ నెంబర్ 1950గ్రీవెన్స్ ద్వారా కూడా ఫిర్యాదు చేయాలన్నారు. భారత ఎన్నికల వ్యవస్థలో ఓటు అనేది ఒక ప్రధానమైన అంశం కాబట్టి దీనిపై అందరూ అవగాహన కలిగి ఉండి నవసమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం సాంస్కృతిక కళాబృందం వారితో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్‌రెడ్డి, డీసీపీవో రాంబాబు, డీహెచ్‌డబ్ల్యు కో-ఆర్డినేటర్ భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ, విద్యార్థినులు, సాంస్కృతిక కళాబృందం తదితరులు ఉన్నారు.

పుస్తకాలు లక్ష్యసాధనకు ఆయుధాలు

● సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్
● గణిత ఉపాధ్యాయురాలికి సన్మానం

ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న సభ్యులు

ఖిల్లాఘణపురం, మార్చి 30 : పుస్తకాలు లక్ష్యసాధనకు ఆయుధాలుగా మారుతాయని విద్యార్థులు అక్షర జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని సోలీపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు విభిన్నమైన పుస్తకాలను శనివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంత పురోగమించిన పుస్తక పఠనం అత్యంత శక్తివంతమైన జ్ఞాన సమపార్జనకు నిదర్శనమని అన్నారు. ఎందరో మహానీయులు శాస్త్రవేత్తలు, చరిత్రకారులు పుస్తక పఠనం ద్వారానే అత్యున్నత శిఖరాలకు చేరుకున్నారని, సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పుస్తక పఠనానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను స్మార్ట్ ఫోన్ల కంటే పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇచ్చేలా చొరవ చూపాలన్నారు. అంతకుముందు ఐకమత్యంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్న హెచ్ఎం నాగమణి, ఉపాధ్యాయులు స్రవంతి, శ్రీలత, మంగమ్మ, అఖిల్ తదితరులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఉప్పర్‌పల్లిలో కూడా ఉపాధ్యాయులను సన్మానించినట్లు కళావేధిదిక సభ్యులు తెలిపారు.

శోభారాణి ఆదర్శం

విద్యార్థులకు గణిత శాస్త్రంపై అపోహలు, అనుమానాలు తలెత్తకుండా అలవోకగా నేర్చుకునేందుకు సైన్స్ తరహాలో గణిత ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్, సమన్వయకర్త బైరోజు చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గణిత ల్యాబ్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు శోభారాణి , శారదలను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా ముగ్గురు నిరుపేద విద్యార్థినులను దత్తత తీసుకొని వారి చదువుల బాగోగులు చూస్తున్న శోభారాణి దాతృత్వానికి, మానవ సమాజానికి ఆదర్శనీయురాలని కొనియాడారు. అలాగే ఘనపురం బాలికల పాఠశాలకు ఉచితంగా నీటిని సరఫరా చేస్తున్న పాషాను అభినందించారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక సభ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రేవంత్‌రెడ్డి మాయల మరాఠి

విలేకరులతో మాట్లాడుతున్నబీజేపీ నా యకులు

వడ్డేపల్లి, మార్చి 30: సీఎం రేవంత్ రెడ్డివి మాయల మరాఠిలాగా మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని బీజేపీ నాయకులు దుయ్యబట్టారు. మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్‌లో శనివారం బీజేపీ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎంపీ రాములు, బీజేపీ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌తోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం విలేకరులతో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారి మాట్లాడుతూ.. సీఎం అయ్యాక కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ2లక్షల రుణమాఫీ, రైతుబంధు పెంపు, మహిళలకు రూ.2, 500, ఉచిత కరెంటు ఇస్తామని ఇలా అనేక సాధ్యంకాని హామీలను ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని.. ఇక తెలంగాణ ప్రజలు అతన్ని నమ్మి ఒక్క ఓటు కూడా వేయరని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, తిరుమల్‌రెడ్డి, లోకనాథరెడ్డి, పురుషోత్తంరెడ్డి, శర్మ, స్వప్న, నర్సింహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

● వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్, అధికారులు

వనపర్తి, మార్చి 30: యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎన్నికల నియమావళిని అమలు చేయాలని, ఎలాంటి రాజకీయ సంబంధిత ఫ్లెక్సీలు, ఫొటోలు కేంద్రాల్లో కనిపించకూడదని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, వ్యవసాయశాఖ అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 2లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం వస్తుందని అంచనా వేశారని, అందుకు తగ్గట్లు 244 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కేంద్రాలను ఏప్రిల్ 10వ తేదీలోగా ప్రారంభించాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా టోకెన్ పద్ధతిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం సేకరణ అనంతరం ఏ మిల్లుకు ట్రాన్స్‌పోర్టు చేయాలనే అంశంపై ముందస్తుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కొనుగోలు పూర్తయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు పూర్తి చేయాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద మద్దతు ధరకు సంబంధించిన వివరాలతో కూడిన ఫ్లెక్సీని అతికించాలన్నారు.

హోం, పోస్టల్ బ్యాలెట్ ఫారం- 12డీ అందజేయాలి

హోం, పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియను పకడ్బందీగా అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం హోం, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధి విధానాలపై రాష్ట్ర ప్రధాన ఎలక్ట్రోల్ అధికారి వికాస్‌రాజ్ నిర్వహించిన వీసీలో కలెక్టర్‌తోపాటు సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హత ఉన్న హోం, పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు ఇప్పటికే ఫారం 12డీ అందజేసినట్లు తెలిపారు. వారు ఫారం పూరించి సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. అలాగే ఇప్పటికే ఎంతమంది ఫారాలు ఇచ్చారో నివేదిక అందజేయాలని ఆర్డీవోను ఆదేశించారు. మే 3నుంచి 8వ తేదీ వరకు హోం ఓటింగ్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా పోలింగ్ నిర్వహణలో పాల్గొనే సిబ్బంది ప్రతిఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పకడ్బందీగా శిక్షణ అందించాలి

పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి అన్ని అంశాలపై క్షేత్రస్థాయిలో శిక్షణ అందించాలని మాస్టర్ ట్రైనర్లను కలెక్టర్ ఆదేశించారు. మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల సంఘం జారీ చేసిన అన్ని అంశాలపై అవగాహన వచ్చే విధంగా శిక్షణ అందించాలన్నారు. శిక్షణలో వచ్చే సందేహాలకు మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేశ్, ఆర్డీవో పద్మావతి, నోడల్ అధికారులు, తాసీల్దార్లు, వ్యవసాయాధికారి సుధాకర్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి స్వర్ణ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు ఐకేపీ పీఏసీసీఎస్, మెప్మా సభ్యులు, రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.

నిబంధనలున్నలే అవుట్లకేఅను మతులు

● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, మార్చి 30 : జిల్లాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఉన్న లేఅవుట్లకే అమనుతులు లభిస్తాయని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి లేఅవుట్ కమిటీ, తాగునీటి సమస్యలపై మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు టీఎస్‌బీ పాస్ ద్వారా వచ్చిన 6 దరఖాస్తులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించిందని, వాటిలో నిబంధనలకు లోబడి ఉన్న వాటికే అమనుతులు ఇచ్చామని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వాటిని కమిటీ ద్వారా అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ తిరిగి పంపించినట్లు తెలిపారు. రోడ్డు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ అధికారులతో కూడిన కమిటీలో నిబంధనల ప్రకారం ఎలాంటి సౌకర్యాలు లేఅవుట్‌లో ఉన్నాయో పరిశీలించినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం అంతర్గత రోడ్లు, గ్రీనరి, మొక్కలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, డ్రైనేజీలు, సెప్టిక్ ట్యాంక్, మాస్టర్ ప్లాన్, అప్రోచ్ రోడ్డు తదితర మొత్తం 18 రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేవో పరిశీలించి కమిటీ నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు.

తాగునీటిపై ముందస్తు చర్యలు చేపట్టాలి

గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. వేసవిలో తాగునీటి సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. చేతి పంపుల మరమ్మతులు, బోర్ల పంప్ సెట్లు ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలన్నారు. మిషన్ భగీరథ నీరు వృథా కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పబ్లిక్ నల్లాలు ఎక్కడైనా లేకుంటే వెంటనే బిగించాలన్నారు. ప్రతి ఇంటి నల్లాల ద్వారా సమానంగా నీరు అందేవిధంగా చూడాలన్నారు. నీటి సమస్యలున్న చోట యుద్ధప్రాతిపదికన తాగునీరు అందించేలా చూడాలన్నారు. సమావేశంలో పంచాయితీ రాజ్ ఈఈ మల్లయ్య, రోడ్డు భవనాల శాఖ ఈఈ దేశ్యానాయక్, ఇరిగేషన్ శాఖ మధుసూదన్, విద్యుత్ శాఖ వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్, మిషన్ భగీరథ ఈఈ మేఘారెడ్డి, జెడ్పీ అడిషనల్ సీఈవో రామమహేశ్వర్‌రెడ్డి, అదనపు డీఆర్డీవో నాగేంద్ర, డీఎల్‌పీవోరఘునాథ్ రెడ్డి, వెబ్ ఎక్స్ ద్వారా ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, మిషన్ భగీరథ ఏఈలు, కొత్తకోట తాసీల్దార్ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్ సంచిత్ గంగ్వార్

సమన్వయంతో పనిచేయాలి

వనపర్తి టౌన్, మార్చి 30 : పోలీసులు, కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయంతో పనిచేసి నేరస్తులకు శిక్ష పడేలా చూడాలని అదనపు ఎస్పీ రామదాసు తేజావత్ అన్నారు. శనివారం వర్టికల్ ట్రైనింగ్‌లో భాగంగా కోర్టు డ్యూటీ వర్టికల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు వారెంట్స్, సమన్స్, ఎంక్వయరీలు, వర్టికల్‌పై పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కోర్టు కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎస్‌బీడబ్ల్యూలు క్రమం తప్పకుండా అమలు చేస్తూ నేరస్తులకు శిక్ష పడేలా చేయాలన్నారు. కార్యక్రమంలో వర్టికల్ ఇన్‌చార్జి డీఎస్పీ శ్రీకృష్ణ కిశోర్, ఎస్సైలు జయన్న, కోర్టు మానిటరింగ్ ఏఎస్సై బాషా, లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందజేత

కొత్తకోట,మార్చి 30 : హైదరాబాద్‌లోని నాంపల్లిలో మీడియాప్లస్ ఆడిటోరియంలో పర్యావరణ్ ఎన్‌జీవోస్ నెట్ వర్క్ కన్వీనర్ విజయ్‌బాబు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నాగేశ్వర్‌రావు, ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో శనివారం పర్యావరణ పరిరక్షణపై ఒక రోజు వర్క్ షాపు నిర్వహించారు. వర్క్ షాపులో కొత్తకోటలోని జేఎస్ ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు సతీశ్‌రాజ్ పాల్గొని ప్లాస్టిక్ నివారణకు స్వచ్ఛంద సంస్థలు ఎలా పని చేయాలి, ప్లాస్టిక్ వాడకంపై కలిగే నష్టాలను వారు వివరించారు. దీంతో వారిని సర్టిఫికెట్‌ను అందజేసి అభినందించారు.

వర్మీ కంపోస్ట్ తయారీపై శిక్షణ

మదనాపురం, మార్చి 30 : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మండలకేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మూడు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. శనివారం వర్మీకల్చర్, వర్మీ పురుగులు(వానపాములు) కంపోస్ట్ తయారీ సాంకేతికత, కంపోస్ట్ తయారీ, ఉపయోగం, వర్మీకంపోస్ట్ యూనిట్లు, వర్మీ వాష్, వర్మీ-మీల్ తయారీ విధానాలపై శిక్షణ ఇచ్చినట్లు సీనియర్ శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన పంటలలో ఉపయోగించడం, క్షేత్ర పంటల్లో ఇతర సేంద్రియ ఇన్‌పుట్ వినియోగం గురించి క్లుప్తంగా వివరించినట్లు తెలిపారు. కేవీకే ఫారమ్‌లే వర్మీ యూనిట్‌లో బెడ్ లేయింగ్, వర్మీకల్చర్ బ్యాగులు, ఫీల్డ్ పంటల్లో ఆర్గానిక్ ఇన్‌పుట్ అప్లికేషన్‌లో నిర్వహించే ప్రాక్టికల్స్‌పై శిక్షణ ఇచ్చామన్నారు.

పీహెచ్‌సీలో సమీక్ష

పాన్‌గల్, మార్చి 30 : మండలకేంద్రంలోని పీహెచ్ సీలో ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై శనివారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా మాతాశిశు సంరక్షణ, క్షయవ్యాధి నిర్మూలన, కుష్టువ్యాధి నిర్ధారణ కార్యక్రమం, అసంక్రమిత వ్యాధులు, వడదెబ్బ బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధి నిరోధక టీకాలు తదితర అంశాలపై సమీక్షించారు.

ఎమ్మెల్యే చిత్రపటాన్ని గీసిన విద్యార్థిని

అమరచింత, మార్చి 30: పాఠశాల స్థాయిలోనే చిత్రకళ పోటీల్లో ప్రతిభ కనబర్చి ఎన్నో బహుమతులను అందుకున్న ప్రవళిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటాన్ని గీసి అభిమానాన్ని చాటుకున్నది. అమరచింతకు చెందిన రవి కూతురు ప్రవళిక ఇంటర్ చదువుతున్నది. డ్రాయింగ్‌పై మక్కువతో గతంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని గీసి శభాష్ అనిపించుకున్నది. ఇప్పుడు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చిత్రపటాన్ని ఫెన్సిల్‌తో గీసి శనివారం ఆయనకు అందజేసింది.



ఎమ్మెల్యేశ్రీహ రికిచి త్రపటాన్నిఅం దజేస్తున్న ప్రవళిక

నేడు బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సమావేశం

గద్వాల, మార్చి 30 : జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10గంటలకు బీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బాలసదన్‌ను సందర్శించిన జడ్జి

వనపర్తి టౌన్, మార్చి 30 : జిల్లా కేంద్రంలోని బాలసదన్ కేంద్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి వి.రజిని శనివారం సందర్శించారు. కేంద్రంలోని టాయిలెట్స్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. సదన్‌లో ఏర్పాట్లు, భోజన వసతిని అడిగి తెలుసుకున్నారు. బాగా చదవాలని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులకు సూచించారు. కార్యక్రమంలో బాలసదన్ నిర్వహకురాలు ఉన్నారు.

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి

మదనాపురం, మార్చి 30 : మండలంలోని అజ్జకొల్లు శివారులో రైల్వే పట్టాల పక్కన లోతట్టు ప్రాంతంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతిచెందినట్లు రైల్వేహెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ శనివారం ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల కిందట గుర్తు తెలియని రైలులో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు జారి పడినట్లు తెలిపారు. తెల్లని పంచ, తెలుపు,నష్యం రంగుల నిలువు గీతల ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడని, నషం కలర్ టవల్ ఘటనా స్థలంలో పడి ఉన్నదని అన్నారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డు లేదని, మృతుడికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే గద్వాల స్టేషన్‌లో రైల్వే పోలీసులను (8309067184, 8712658608) నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సైబర్ క్రైమ్ కేసు నమోదు

ఉండవెల్లి, మార్చి 30: ప్రభుత్వ ఉద్యోగికి ఆన్‌లైన్ లింక్ పంపి నగదు కాజేసిన ఘటనపై శనివారం సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ఉండవెల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న రమాదేవి నవంబర్ 23న అమెజాన్ ఆన్‌లైన్ షాపింగ్‌లో స్మార్ట్‌వాచ్ బుక్ చేసి డేలవరి తీసుకున్నది. ఆ వాచ్ నచ్చకపోవడంతో ఆన్‌లైన్‌లో రిటన్ పంపించేందుకు కాంపెయింట్ చేసింది. గుర్తుతెలియని వ్యక్తి అమేజాన్ కంపెనీ నుంచి ఫోన్ చేస్తున్నట్లు నమ్మించి మొబైల్‌కు వచ్చిన ఓటీపీ చెబితే రిటన్ డబ్బులు పంపిస్తామన్నాడు. సదరు వ్యక్తి చెప్పిన వివరాలు నమ్మిన ఉపాధ్యాయురాలు ఓటీపీ నెంబర్ చెప్పడంతో రూ.85,286 కట్ అయినట్లు బ్యాంక్ నుంచి మెసేజ్ రావడంతో మోసపోయానని గ్రహించిన ఉపాధ్యాయురాలు శనివారం ఫిర్యాదును స్వీకరించిన ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

నరేందర్(ఫైల్)

ఉండవెల్లి, మార్చి 30: రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం చోటుచేసుకున్నది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ కథనం ప్రకారం.. ఉండవెల్లి మండలం కంచుపాడుకు చెందిన గోపాల్ రెండో కుమారుడు నరేందర్(18) ఉండవెల్లిలో ఐటీఐ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతూనే కర్నూలులో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. కంచుపాడుకు వెళ్లి భోజనం చేసి వస్తానని చెప్పి కర్నూలు నుంచి మధ్యాహ్నం 12గంటలకు వచ్చి ఉండవెల్లి శివారులోని రైల్వే ట్రాక్‌పై పడుకొని ఆత్మహత్య చేసుకుంటున్నట్లు స్నేహితులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చాడు. స్నేహితులు, కుటుంబ సభ్యులు వచ్చి చూసేలోగా నరేందర్ రైల్వేట్రాక్‌పై ఆత్మహత్య చేసుకున్నాడు. జోగులాంబ స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ముగిసిన' పది'పరీ క్షలు

గద్వాలటౌన్, మార్చి 30 : ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు శనివారంతో ముగిశాయి. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ప్రత్యేకాధికారులను నియమించారు. ప్రతి పరీక్షను స్పెషల్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లతో పాటు కలెక్టర్, అదనపు కలెక్టర్లు పర్యవేక్షించారు. పరీక్షల చివరి రోజు శనివారం రెగ్యులర్ విద్యార్థులు 7,203మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 32మంది గైర్హాజరై 7,171మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అలాగే ప్రైవేట్ విద్యార్థులు ఏడుగురికి ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు కాగా నలుగురు మాత్రమే పరీక్ష రాశారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. కాగా సోమవారం ఒకేషనల్ పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. పరీక్షా నిర్వహణ కోసం తొమ్మిది కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షకు 1800మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

అయిజ మండలంలో..

అయిజ, మార్చి 30: పట్టణంతోపాటు మండలంలోని ఉత్తనూర్‌లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈనెల 18 నుంచి పరీక్షలు ప్రారంభం కాగా, శనివారంతో పూర్తయ్యాయి. ఆరు పరీక్షా కేంద్రాల్లో బయోసైన్స్ పరీక్ష నిర్వహించారు. 986మంది విద్యార్థులకు గానూ 11 మంది గైర్హాజరు కాగా, 975 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో నర్సింహులు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో సీఎస్‌లు, డీవోలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు, మార్చి 30 : ఈనెల 18వ తేదీన ప్రారంభమైన పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలం వ్యాప్తంగా 596 మంది విద్యార్థులకు గానూ ఒకరు గైర్హాజరు అయినట్లు ఎంఈవో భాస్కర్‌సింగ్ తెలిపారు. పట్టణంలో ఏర్పాటుచేసిన మూడు పరీక్ష కేంద్రాల్లో చివరి రోజు పరీక్ష ముగియగానే విద్యార్థులు ఉత్సాహంగా బయటకు వచ్చారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, మార్చి 30 : మండలంలో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాశారని ఎంఈవో సురేశ్ శనివారం విలేకరులతో తెలిపారు.

మానవపాడు మండలంలో..

మానవపాడు, మార్చి 30: మండలంలో పదో తరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెన్నిపాడు, మానవపాడు, మానవపాడు కేజీబీవీ, జల్లాపురం ఉన్నత పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షలు పూర్తికావడంతో ఆనందం వ్యక్తం చేశారు. స్నేహితులకు వీడ్కోలు చెబుతూ పదో తరగతిలోని జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరికొకరు బైబై చెప్పుకుంటూ ఇండ్లకు వెళ్లిపోయారు.

వీడ్కోలు పలుకుతూ..

ఉండవెల్లి, మార్చి 30: పదో తరగతి పరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని జిల